మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :303 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 03-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు



హైదరాబాద్,ఏప్రిల్ 02: తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును ఈ మాసాంతానికి అంటే.. ఏప్రిల్ 30వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం బుధవారం నిర్ణయం తీసుకుంది. అసలు అయితే ఈ గడువు మార్చి 31వ తేదీతో పూర్తయింది. కానీ ఈ గడువును పెంచుతూ పురపాలక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏప్రిల్ 30వ తేదీ వరకు ఎల్ఆర్ఎస్‌కు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.మరోవైపు ఈ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ద్వారా ఇప్పటికే లే అవుట్లను క్రమబద్ధీకరణ చేసింది. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా రూ. 1000 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు సమాచారం. అలాగే ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 15.27 లక్షలు వచ్చాయి. వాటిలో 15,894 దరఖాస్తులను ప్రభుత్వాధికారులు తిరస్కరించారు. ఇక ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 6. 87లక్షలు కాగా.. ఎల్ఆర్ఎస్ ఫీజు రూ. 8.65 లక్షలు పెండింగ్‌లో ఉంది. వీటితో పాటు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు 2.6 లక్షలు కాగా.. వాటికి సంబంధించి ప్రొసీడింగ్ ఇచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు 58, 032 ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి.ఇక ఈ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపు గడువును పెంచడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ వివరాలను వెబ్‌సైట్ పోర్టల్‌లో పొందు పరిచింది. అయితే అందులోని ప్రభుత్వ ధరలకు.. బయట మార్కెట్ విలువకు పూర్తి వాస్తవ విరుద్ధంగా ఉంది. అలాగే ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం ఫోన్ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. ఆ నెంబర్ సైతం సక్రమంగా పని చేయడం లేదంటూ ప్రజల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి.అలాగే వెబ్ సైట్ పోర్టల్‌లోని అంశాలపై ప్రభుత్వం దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అదీకాక ఎల్ఆర్ఎస్ గడవు సమీపిస్తున్నా.. ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదంటూ పలువురు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి వెళ్లింది. అలాంటి వేళ.. ఎల్ఆర్ఎస్ ఫీజు గడువును మరో నెల రోజులు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది.

## హెచ్‌సీయూ భూములు.. హైకోర్టు కీలక ఆదేశాలు




హైదరాబాద్, ఏప్రిల్ 02: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములపై విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. సదరు భూముల్లోని చెట్లను గురువారం వరకు కొట్టివేయొద్దని ప్రభుత్వాన్ని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూ వివాదంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరఫు సీనియర్ కౌన్సిల్ రవిచంద్.. తన వాదనలు వినిపించారు. జీవో 54ను రద్దు చేయాలని కోరుతూ వాదనలు జరిగాయి. వట ఫౌండేషన్ తరఫున సీనియర్ లాయర్ నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. ఆ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా టీజీఐఐసీకి భూములు అప్పగించారని తెలిపారు.ఈ భూములపై వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. సదరు భూమిని జాతీయ ఉద్యానవనంగా గుర్తించాలని పిటిషనర్లు.. తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీంతో హైకోర్టు విచారణ చేపట్టింది.ఆ క్రమంలో న్యాయవాది రవి చందర్ తన వాదనలు వినిపించారు. గత ఏడాది అంటే 2024, జూన్‌లో ప్రభుత్వం 54 జీవో తీసుకొచ్చిందని తెలిపారు. ఈ జీవోలో 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి ఇచ్చినట్లు వెల్లడించారన్నారు. ఒక వేళ ఆది ప్రభుత్వ భూమి అయినా సుప్రీం కోర్టు తీర్పుకు లోబడే ప్రభుత్వాలు పని చేయాలని పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టి వేయాలంటే ముందుగా ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు.అయితే గత కొన్ని రోజులుగా ఈ భూముల వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకు వెళ్లారు. భారీ వాహనాలు, పెద్ద పరికరాలను వినియోగించి చెట్లను కొట్టేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటూ హైకోర్టు దృష్టికి న్యాయవాది రవిచందర్ తీసుకు వెళ్లారు. అలాగే ఈ చర్యలను అడ్డుకొని.. నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తున్నారని కోర్టుకు తెలిపారు. పోలీసులను వినియోగించి.. ప్రభుత్వం ఈ భూమిలో పనులు చేయిస్తుందని చెప్పారు. ఆ క్రమంలో నిబంధనలు ఉల్లంగిస్తూ పనులు నిర్వహిస్తున్నారని హైకోర్టుకి ఆయన వివరించారు.

## మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..



ఢిల్లీ, ఏప్రిల్ 2: బీసీ బిల్లు ఆలోచనకు స్ఫూర్తి రాహుల్ గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2లో


## బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం



సిద్దిపేట జిల్లా: బీఆర్ఎస్ అధినేత , మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో ఉమ్మడి మెదక్ సంగారెడ్డి , సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతల తో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్ రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లు.ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో నిన్న(మంగళవారం) కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. 2లో

## వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరలకు చోటు లేదు: అమిత్‌షా

న్యూఢిల్లీ: వక్ఫ్ సవరణ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని, ముస్లింల మతపరమైన వ్యవహారాల్లో ఎలాంటి జోక్యం ఉండదని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా భరోసా ఇచ్చారు. కేవలం ఓటు బ్యాంకు భయాల వల్లే ముస్లింల మతపరమైన వ్యవహారాల్లో, విరాళాలుగా వచ్చిన ఆస్తుల విషయంలో వక్ఫ్ బిల్లు జోక్యం చేసుకుంటుందనే అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరలకు చోటు లేదని బిల్లుపై బుధవారంనాడు చేపట్టిన చర్చ సందర్భంగా అమిత్‌షా స్పష్టం చేశారు. "వక్ఫ్ చట్టం, బోర్డు 1995లో అమల్లోకి వచ్చాయి. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను చేరుస్తామని, వక్ఫ్‌లో జోక్సం చేసుకుంటామని కొందరు వాదనలు చేస్తున్నారు. మొదటగా వక్ఫ్ బోర్డులో ఏ ముస్లిమేతరులు ఉండరని నేను చెప్పదలచుకున్నాను. అలాంటి ప్రొవిజన్ ఏదీ ఇందులో లేదు. అలా చేయాలని కూడా మేము కోరుకోవడం లేదు. ముస్లింల మత పరమైన కార్యక్రమాల్లో, వాళు 2లో



## శాంతి చర్చలకు వస్తాం.. కేంద్రానికి మావోయిస్టుల లేఖ

మావోయిస్టులు ఒక్కసారిగా తమ స్వరం మార్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడే మావోయిస్టులు తాజాగా శాంతి చర్చల అంశాన్ని తెరపైకి తెచ్చారు. కేంద్రంతో చర్చలకు తాము సిద్ధమని ఓ లేఖ విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పేరుతో ఈ లేఖ విడుదలైంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ కేంద్రానికి ఒక లేఖను విడుదల చేశారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాలైన ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, తెలంగాణ, జార?ండ్, మహారాష్ట్రలలో తక్షణమే కేంద్ర బలగాలు కాల్పులను నిలిపివేయాలని సదరు లేఖలో కోరారు. తాము కూడా కాల్పుల విరమణను పాటించి శాంతి చర్చలకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకొస్తే అందుకు తాము సిద్ధంగా ఉన్నామంటూ మావోయిస్టులు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం

బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు (%దీ=హా ాఅశ్రీజవతీ యబఎశ్రీఱ జవశ్రీవఎతీఝఱశీఅం%) ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ఏర్పాట్లు, నిర్వహణ, జన సమీకరణ వంటి అంశాలపై కేసీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్‌కు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో హైదరాబాద్‌తో పోటీపడేలా వరంగల్‌ను తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన వింతగా ఉందని కామెంట్స్ చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరలకు చోటు లేదు: అమిత్‌షా

విరాళాలుగా ఇచ్చిన ఆస్తుల్లో జోక్యం చేసుకుంటామనేది కూడా పూర్తిగా అపోహే. కేవలం ముస్లింల ఓటు బ్యాంకు కోసమే ఇలాంటి తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయి" అని అమిత్‌షా పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సభలో జరుగుతున్న చర్చలను చాలా జాగ్రత్తగా వింటున్నానని, కొందరి సభ్యుల్లో తప్పుడు అపోహలు ఉన్నాయని, అవి సహజమైనవి కావచ్చు, రాజకీయమైనవి కూడా కావచ్చని అన్నారు. సభ ద్వారా తప్పుడు అపోహలు వ్యాప్తి చేసే ప్రయత్నం కూడా కావచ్చని అన్నారు. కాంగ్రెస్‌పై అమిత్‌షా విమర్శలు గుప్పిస్తూ, 2014 ఎన్నికలకు ముందు న్యూఢిల్లీలోని 123 వీఐపీ ఆస్తులను వక్ఫ్‌బోర్డుకు కాంగ్రెస్ పార్టీ డొనేట్ చేసిందని చెప్పారు. 2013లో కూడా వక్ఫ్ చట్టానికి సవరణలు చేయడం ద్వారా రైల్వే భూమిని వక్ఫ్‌కు డొనేట్ చేసిందన్నారు. 2013లో వక్ఫ్‌కు సవరణలు ప్రవేశపెట్టినప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ కఠినమైన చట్టాన్ని తాము కోరుకుంటున్నామని, దోపిడీలకు పాల్పడే వారికి జైలులో పెడతామని చెప్పారని, లాలూ ప్రసాద్ ఆకాంక్షలను ఇప్పుడు నరేంద్ర మోదీ నెరవేర్చనున్నారని చెప్పారు.

## రేషన్ షాప్ లో ప్రధానమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలి

### బిజెపి వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ దువ్వ నవీన్



కాజీపేట, ఏప్రిల్ 2 (నమస్తే హైదరాబాద్) జాతీయ పంపిణీ పథకం ద్వారా బియ్యం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం లేకుండా ఎలా పంపిణీ చేస్తారని బీజేపీ వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ దువ్వ నవీన్ అన్నారు. సొమ్మొకరిది సోకొకరిది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును బీజేపీ వర్ధన్నపేట కో కన్వీనర్ రవీందర్ రెడ్డి, హనంకొండ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. బుధవారం మడికొండ లోని రేషన్ షాప్ లను వారు పరశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న బియ్యమని, ఐదు సంవత్సరాల వరకు ఇలానే ఇస్తారని వారు తెలియజేసారు. మోడీ చిత్రపటాన్ని వారే స్వయంగా పెట్టి ప్రజలకు తెలియజేశారు. నిరుపేదల సంక్షేమమే ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యమని, కరోనా సమయం నుంచి రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత బియ్యం అందజేస్తున్నది కేంద్ర ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక కిలో మాత్రమే అని తెలియచేశారు. అదేవిధంగా ప్రతి రేషన్ షాప్ లో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొలిపాక కుమార్ బాబు, కుక్కల రాకేష్, నాని, అరవింద్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## మాపై ఆధిపత్యం వద్దు.. గల్లీలోకి రావాల్సిందే..

బుధవారం నాడు ఢిల్లీలోని జంతర్ మంతర్ బీసీ పోరు గర్జనలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీని బీసీల లెక్కలు అడిగారని తెలిపారు. ఎక్కడ అధికారంలోకి వచ్చినా కుల గణన చేస్తామని పాదయాత్రలో రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో నిలబెట్టానని తెలిపారు. తండ్రి కొడుకు ఉద్యోగం ఊడకొట్టండి మీకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల సమయంలో పాదయాత్రలో చెప్పానన్నారు. అన్న ప్రకారమే ఏడాదిలో 59 వేల ఉద్యోగాలు నియమించామని తెలిపారు. బీసీలది ధర్మబద్ధ కోరిక అది నెరవేర్చాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. బీజేపీ అందుకు సిద్ధంగా లేదని విమర్శించారు. మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా బీజేపీ యాత్ర చేసిందన్నారు. ఇందిరాగాంధీ దళిత్ కాదని.. కానీ ఆమె అందరికీ భూములు ఇచ్చారని.. ఇల్లు కట్టించారని అన్నారు. అసైన్డ్ భూములు ఇందిరాగాంధీ ఇచ్చారన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల తీర్మానం ఆమోదించిన తేదీ ఫిబ్రవరి 4 అని.. ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జనగణనలో కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారన్నారు. అందుకే బీజేపీ కుట్రపూరితంగా జనగణన వాయిదా వేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో కులగణన చేసి బీసీల లెక్క 56.36 శాతం అని తేల్చిందని.. గుజరాత్ సహా దేశంలో ఏ రాష్ట్రంలోనూ కులగణన చేయలేదన్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం తెలంగాణ మొట్టమొదటి సారి కులగణన చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచమన్న డిమాండ్ మాత్రమే కాదు, ఉద్యోగ, విద్య రంగంలో కూడా ఈ పెంపు ఉండాలని నిర్ణయించామన్నారు. రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న వ్యవహారమని.. అందుకే మేము తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు.'మేము మా రాష్ట్రంలో పెంచుకుంటాం అన్నాం. మీ (మోదీ) రాష్ట్రంలో చేయమని మేము అడగలేదు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చిన కష్టమేంటి? మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల కోసం 42 శాతం ఇవ్వాలని మేం ప్రయత్నం చేస్తుంటే.. మీకు ఏం కష్టం వచ్చింది? మా తీర్మానం ప్రకారం రిజర్వేషన్లు పెంచమని కోరుతూ బీజేపీ నేతలను బీసీ సంఘాలు కలిశాయి. అయినా ఉలుకు లేదు. పలుకు లేదు. అందుకే ఢిల్లీలో బీసీ మహా ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి బీసీ సంఘాలకు ఏర్పడింది. కురుక్షేత్ర యుద్ధంలో చెప్పినట్టు 'అయిననూ హస్తిన పోయి రావలె'.. అన్నట్లు ఢిల్లీకి వచ్చి ధర్నా చేస్తున్నారు. మా మీద ఆధిపత్యం చెలాయించాలని చూడొద్దు. నిజాం పాలకులకు ఏ గతి పట్టిందో చూశారు. ఆంధ్రా పాలకులకు ఏం జరిగిందో చూశారు. మీరెప్పుడూ ఢిల్లీలో ఉండరు. గల్లీలోకి రావాల్సిందే. చిన్న సాయం చేస్తే జీవితాంతం గుర్తుపెట్టుకునే జాతులు మా బీసీ జాతులు. ఈ జాతులకు అన్యాయం చేస్తే ఎలా మర్చిపోతారు? దేశమంతటా మీరు అమలు చేస్తారా లేదా అని నేను అడగడం లేదు. మా తెలంగాణలో తీర్మానం చేసిన ప్రకారం పెంచమని మాత్రమే అడుగుతున్నాను' అని రేవంత్ అన్నారు. రాజకీయ పార్టీలన్నీ వ్యతిరేకించినా సరే అనేక బిల్లులు తెచ్చి చట్టాలు చేశారన్నారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చారని.. ఆర్టికల్ 370 రద్దు చేశారని... వ్యవసాయంపై నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మరి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడానికి ఏం సమస్య వచ్చిందని ప్రశ్నించారు. బీసీల కోసం ప్రాణాలు ఇస్తామని బండి సంజయ్ అంటారని.. 'మాకు మీ ప్రాణాలు వద్దు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి చాలు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ గర్జన మహా ధర్నాకు వివిధ పార్టీల ఎంపీలు మద్దు తెలిపారు. అసదుద్దీన్ ఓవైసీ, డీఎంకే కనిమొలి, ఎన్సీపీ ఎంపీ సుప్రియ సూలే మహాధర్నాకు మద్దతు ఇస్తూ ధర్నాలో పాల్గొన్నారు. అలాగే ఈ ధర్నాకు ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు శ్రీహరి ముద్దిరాజు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, బిర్లా ఐలయ్య, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, వి హెచ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ హాజరయ్యారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నరసింహ కుటుంబానికి సహాయం

సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):
తిరుమలగిరి మండల కేంద్రంలోలయన్ కాకి వెంకట రెడ్డి జన్మదినం సందర్భంగా సాయంత్రం 4 గంటలకు సుందరయ్య కాలనీలో కటారి నరసింహ అనే వ్యక్తి అకస్మాత్తుగా యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగినది వారి కుటుంబము వీధిన పడడం జరిగినది చాలా పేద కుటుంబం కావున వారికి ఒక కుమార్తె కలదు ఆ పాప పేరు మీద 5016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేయడం జరిగినది. దాత కాకి వెంకట రెడ్డి ,5016 రూపాయలు మరియు లయన్ పద్మారెడ్డి 2000, రూపాయలు లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ 1000రూపాయలు, మరియు కాసర్ల జహెంద్ర సింహరెడ్డి జన్మదిన సందర్భంగా 2000 రూపాయలు. మొత్తం 10016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్లు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లో పలుకొన్న లయన్ క్లబ్



సభ్యులు అధ్యక్షుడు లయన్ సోమేష్ , కార్యదర్శి లయన్ గణేష్ , కోశాధికారి లయన్ రమేష్ ,లయన్ రామచంద్రన్ గౌడ్ మాజీ అధ్యక్షుడు, లయన్ పద్మారెడ్డి మాజీ అధ్యక్షుడు, లయన్ కాకి వెంకటరెడ్డి ,లయన్ సుందర్,లయన్ బుక్క శ్రీను,లయన్ అయిత శ్రీను ,లయన్ గిరిగౌడ్ . దాతలు ఎవరున్నా సహాయం చేయాలి అనుకుంటే తిరుమలగిరి లయన్ క్లబ్ ను సంప్రదించగలరు...

## తాళ్ళ పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు



కాజీపేట ఏప్రిల్ 2 నమస్తే హైదరాబాద్ కాజీపేటలోని తాళ్ళ పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో %ఖఖ+% నుండి 1వ తరగతికి మరియు 5వ తరగతి నుండి 6వ తరగతికి పదోన్నతి పొందుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తల్లా పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ తాళ్ళ మల్లెశం గ్రాడ్యుయేషన్ పొందిన విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందిస్తూ, విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా సమర్థులుగా తీర్చిదిద్దడానికి పాఠశాలలో కళా ప్రమాణాల స్థాయిని కొనసాగించాలని ఆయన హామీ ఇచ్చారు. వివిధ ఒలింపియాడ్ మరియు ఇతర పోటీ పరీక్షలలో జాతీయ మరియు రాష్ట్ర స్థాయి ర్యాంకులను పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ పాఠ్యాంశాలను పరిచయం చేస్తామని హామీ ఇచ్చారు, కొన్ని %××%లు ఒలింపియాడ్ పరీక్ష ర్యాంకర్లకు ప్రత్యేక సీట్ల కోటా ప్రవేశపెట్టినందున ఒలింపియాడ్ పాఠ్యాంశాల ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. %ుాూ% విద్యార్థులు విద్యారంగంలో మాత్రమే కాకుండా క్రీడలు, సాంస్కృతిక నృత్యం మొదలైన వాటిలో కూడా అనేక జాతీయ స్థాయి బహుమతులు గెలుచుకున్నారని ఆయన సంతోషంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ–చైతన్య, కోఆర్డినేటర్ అఫ్జలున్నీసా, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం

నమస్తే హైదరాబాద్ : :కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అను నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసమే ఆలోచిస్తుందని,అందుకే వారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని వర్ధన్నపేట కేఆర్ నాగరాజు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43,44వ డివిజన్ పరిధిలోని మామునూరు,తిమ్మాపూర్,పెన్షన్ పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని పేదలకు బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని తెలిపారు.శ్రీమంతుల తరహాలో పేదలు కూడా సన్నబియ్యం తినాలనే ఆలోచనతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వంలో సన్నబియ్యం పథకం ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ పథకం చరిత్రలో నిలిచి పోతుందని రాబోయే రోజుల్లో ఏ ముఖ్యమంత్రి అయినా ఈ పథకాన్ని కొనసాగించాల్సిందేనని తెలిపారు.వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు స్పష్టం చేశారు.సోనియాగాంధీ ఆహార భద్రత చట్టం తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేసారని,పేదలకు కడుపు నిండా అన్నం పెట్టేందుకు ఈ పథకం తేవడం జరిగిందని చెప్పారు.ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేసే కార్యకమం చేపట్టామని తెలిపారు.ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క,కొండా సురేఖ లకు ప్రత్యేక కృత్ణతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ విక్టర్,నాయకులు చింత ప్రకాష్,రాజు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు,డివిజన్ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి....

## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గాంధీ,గౌడ సంఘ సభ్యులు



నమస్తే హైదరాబాద్,(శేరిలింగంపల్లి ) : బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ %ఠ% రోడ్డు వద్ద గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ , కార్పొరేటర్లు ,ఉప్పలపాటి శ్రీకాంత్ , దొడ్ల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , గౌడ సోదరులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం. మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.సమాజంలో జరిగే దురాగతాలను గమనించిహోగోల్కొండ కోటపైహో బడుగువారిహోజెండానుహోఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగాహోప్రస్థానంహోప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరుహోఖిలాషా పూర్హోనిహో రాజధానిగాహోచేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 %-%12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్నహోఛత్రపతి శివాజీకిహోసమకాలికుడు. శివాజీహోముస్లింలహోపాలన అంతానికిహోమహారాష్ట్రలోహోఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడాహోతెలంగాణా లోహోమొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 - 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తిహోఔరంగజేబుహోసైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకుహోతాటికొండ, హోవేములకొండలనుహోతన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేధ్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం.హోసర్వాయిపేట హోకోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 - 1705 మధ్యకాలంలోహోఖిలాషాపురంలోహోమరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకుహోగోల్కొండ కోటనుహోస్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యంహోతాటికొండ,హోకొలనుపాక, హోచేర్యాలహోనుండిహోకరీంనగర్ జిల్లాహోలోని హోహుస్నాబాద్,హోహుజురాబాద్హోవరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమెహోభువనగిరి కోటహోఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి.హోభువనగిరి కోటనుహోరాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపదహోకళాకారులుహోతరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతనుహోజమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావునహోహుజురాబాద్హోలో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని %ఠాజ% చైర్మన్ గాంధీ గారు అన్నారు.శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ ఏప్రిల్ 2 నమస్తే హైదరాబాద్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శనీయుడని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కొనియాడారు. ఢిల్లీలో సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి వీరుడు సర్వాయి పాపన్న అని కీర్తించారు. సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీత కార్మికుడిగా కొనసాగిన తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధుడు పాపన్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి, చమాల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రఘురాం రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు...

**జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి...**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలి.**

**ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలి...**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన గౌడ సంఘం నాయకులు**

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 2: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మించిన జిల్లా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని 365 జాతీయ దారి పక్కన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ట్యాంక్ బండి పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, కొల్లు చిన్ని గౌడ్, పొదిల శ్రీరాములు గౌడ్, కునియాత్ నవీన్ కుమార్, గుండ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, తునికి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, తాడూరి సైదులు గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, పొడేటి రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు





# ఆసియా ఖండంలోనే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గొప్ప వీరుడు

**బహుజన వీరుడు సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకెళ్లాలి**

**బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన గొప్ప వీరుడు పాపన్న గౌడ్**


**బహుజనుల హక్కుల కోసం పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**

**పోరాడితేనే రాజాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప మహనీయుడు**

**తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్**

**చింతకుంట్ల వెంకన్న తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 2: తుంగతుర్తి మండల కేంద్రంలో బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా జాతీయ రహదారి 365 పక్కనున్న ఆయన విగ్రహానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట వెంకన్న లు బుధవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి గోల్కొండ కోటను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప వీరుడు భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ ఉద్యమించిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకం పాపన్న బాటలో బహుజనులు ముందుకెళ్లాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కొనియాడారు. బహుజన సామాజిక న్యాయం కోసం కృషి చేసిన వ్యక్తి దళిత బహుజనలు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ఉపాధ్యక్షులు మాచర్ల అనిల్, మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, నూతనకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దాసరి శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్, కటకం వెంకటేశ్వర్లు ,బొంకూరు నాగయ్య, ఎండి సిద్ధిక్, బొంకూరి రంజిత్ ,మంగళపల్లి నాగరాజు, మిర్యాల శ్రీను, కొండ పరశురాం, మరికంటి అశోక్, కొమ్ము జనార్ధన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన యుద్ధ వీరుడికి ఘన నివాళులు అర్పించిన పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 2:సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి బుధవారం పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ గీత కార్మిక కుటుంబంలో పుట్టి 16 వ శతాబ్దంలో దొరలను జాగిరుదారులను మొగల్ సైన్యాన్ని ముప్పు తిప్పలు పెట్టిన పోరాట ధీరుడు పాపన్న గౌడ్ బహుజన రాజ్యాధికారం కోసం 12 మందితో మొదలుపెట్టి 12వేల మంది సైన్యాన్ని తయారుచేసి ఎన్నో కోటలను ఆక్రమించి పేదలకు పన్ను లేకుండా చేసిన మహోన్నత వ్యక్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ఒక సామాన్యుడు మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని రాజై పేద ప్రజల గుండెల్లో రాజుగా నిలిచిపోయిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జై గౌడ సంక్షేమ సంఘం సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ గౌడ్ కొనియాడారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు

సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):
తిరుమలగిరి మండల కేంద్రంలో తిరుమలగిరి లోని పూలే – అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి కార్యక్రమాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ సర్ధార్ సర్వాయి పాపన్న గారు 16వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాధికారం కోసం ఎలాంటి ధన బలం అదేవిధంగా పూర్వ తన కుటుంబ రాజకీయ బలం లేకున్నా నమ్ముకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ మిత్రులు ,నాయకులు కార్యకర్తలతోటే ఒక గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆనాటి ఔరంగాజేబు మీద కొట్లాడి భువనగిరి కోట తో పాటు 26 కోటాలను చేజిక్కించుకొని బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోట మీద కూడా బహుజన జెండాను ఎగరేసిన బహుజన తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు అని అన్నారు. అలాగే ఆత్మగౌరవం కోసం శత్రువుల చేత జిక్కి వారి చేత చంపబడటం కంటే తన బల్లెంతో తన గుండెలో పడుచుకొని ఆత్మగౌరవాన్ని చాటి చనిపోయిన వీరునిగా గుర్తించాలని,



ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని బహుజనులు అంత ఏకమైతే మళ్లీ రాజ్యాధికారం తెలంగాణలో మన వశం అవుతుందని తెలిపారు . పిడిత ప్రజలకోసం పోరాటం చేసి గోల్కొండ కోట ని ఏలిన సర్వాయి పాపన్న ఆశయ సాధనలో ముందుకు సాగుతాం అని అన్నారు ఈ కార్యక్రమం లో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్. సి పి ఎం పార్టీ నాయకులు కడెం లింగయ్య యాదవ్. బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ కుమార్. డాక్టర్ రామచంద్రన్ గౌడ్. డాక్టర్ గిరి గౌడ్. డాక్టర్ సాయి గౌడ్. గిల కత్తుల మల్లయ్య గౌడ్ గిలకత్తుల హనుమంత్ గౌడ్. కారు పోతుల నరేష్ గౌడ్ అనంతుల నరేష్ గౌడ్ కొంపెల్లి వీరమల్లు గౌడ్. పానుగంటి శ్రీను, మురళి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా కాలేజ్ ఫార్మసీ అధ్యాపకునికి డాక్టరేట్



ఘట్కేసర్ ఏప్రిల్ 2 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లో మదర్ తెరిసా కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న రాజా కుమార్ దేవర డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఎండీ హబీబ్ఉద్దీన్ పర్యవేక్షణలో డెవలప్మెంట్ చారెక్టరిగేషన్ ఎన్వాన్స్మెంట్ ఆఫ్ డిసొల్యూషన్ అవైలబుల్టి పూర్లీ సోలిబిల్ డ్రగ్ అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి సమర్పించిన పరిశోధక గ్రంధాన్ని జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ రీసెర్చ్ డెవలప్మెంట్ అధికారులు రాజకుమార్ దేవరకు పిఎచ్ డి పట్టాను అందించారు. తన పరిశోధన గ్రంథంలో ఔషధ తయారీ రంగంలో క్రియశీల పాత్ర పోషిస్తున్నందుకు డాక్టరేట్ ఇస్తున్నట్టు జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ అధికారులు తెలిపారు. రాజ్ కుమార్ దేవరకు పీహెచ్డీ మరియు డాక్టరేట్ సాధించడం పట్ల మదర్ తెరిసా కాలేజ్ యజమాన్యం, కళాశాల ప్రిన్సిపల్ అరవింద్ రెడ్డి, అధ్యాపకులు, బంధుమిత్రులు, విద్యార్థులు అతనికి అభినందనలు తెలిపారు..

## సలిబిండ్ల రాయపరెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే మందుల సామేలు



నాగారం నమస్తే హైదరాబాద్ (ఏప్రిల్ 2 ) నాగారం మండల పరిధిలో ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజి సర్పంచ్ సలిబిండ్ల రాయపు రెడ్డి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ మృతుని భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మీ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్రా అధికార ప్రతినిధి పులిగిల్ల వీరమల్లు యాదవ్, ఎర్ర యాదగిరి, పానుగంటి నరసింహారెడ్డి,కసిరెడ్డి రామిరెడ్డి, సత్తయ్య, లక్ష్మీకాంత్,వెంకన్న, శేఖర్ రెడ్డి, జాన్ వేస్లీ, ఉపేందర్ రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా చేపట్టిన సన్నబియ్యం పథకంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మున్సిపల్ కల్యాణ మండపంలో పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని గౌరవ రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ %వీదీజ% చైర్మన్ జేరిపేటి జైపాల్ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ ,నార్నె శ్రీనివాసరావు %ఙూా% శ్రీనివాస్ %ూూా% పుల్లయ్య, %ఙవీ% గోపి కృష్ణ లతో ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.
ఈ సందర్భంగా %ూాజ% చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారు తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయం తో ప్రతి “పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని,నిరుపేదల కడుపు నింపడమే ప్రభుత్వ ధ్యేయం అని, ఆకలితో అలంటించే పేదవాడికి సన్న బియ్యం అందించడం



ద్వారా ఎంతో పుణ్యం కలుగుతుంది అని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందచేయడం జరుగుతుంది అని. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని ,ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం. పేదవారి గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోవాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగినది అని %ూాజ% చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## బాలిక మిస్సింగ్

ఘట్కేసర్ ఏప్రిల్ 2 (నమస్తే హైదరబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పక్కన గుంజ గణశ్రీ (9) మిస్సింగ్ అయినది. వివరాల్లోకెళ్తే గుంజ స్రవంతి, భర్త రాజశేఖర్(35)లేబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఘట్కేసర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పరిసర ప్రాంతంలో ఉంటున్నారు, 2 ఏప్రిల్ 25న ఉదయం 11:30 గంటలకు ఇంటిముందు ఆడుకుంటున్న పాప, తల్లి పనికి పోయి వచ్చేసరికి కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి, పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాప బ్లూ డ్రెస్ వేసుకొని చామన చాయ్ రంగులో నాలుగు ఫీట్స్ ఉంటుందని ఎవరికైనా ఫోటోలో ఉన్న బాలిక కనిపిస్తే ఘట్కేసర్ పోలీసు వారికి తెలియజేయాలని సిఐ పరశు రాం అన్నారు.



## పేదలందరికీ సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### దేశంలోనే సన్న బియ్యం అందిస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ

### వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



నమస్తే హైదరాబాద్ : ఎదలందరికీ సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామంలో బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని,ఉగాది,రంజాన్ పండుగల శుభ సందర్భంగా దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.రాష్ట్రంలోని 2కోట్ల 61లక్షల మందికి పేదలకు తలకు ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తున్నామని తెలిపారు.అందుకు 10600 కోట్లు కేటాయించింది అయినప్పటికీ ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కట్ర్యాల గ్రామ పంచాయితీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు,సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు మహమ్మద్ చోటే బాయ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు,కట్ర్యాల ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాపెల్లి రవీందర్,జిల్లా నాయకులు శ్రీపాది సతీష్,వర్ధన్నపేట కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ మెంబర్ మహమ్మద్ అక్బర్,వర్ధన్నపేట మండల నాయకురాలు,కట్ర్యాల ఇందిరమ్మ కమిటీ మెంబర్ తీగల సునీత,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ కార్యదర్శి గజ్జల సదయ్య,కట్ర్యాల ఇందిరమ్మ కమిటీ మెంబర్ తాటికాయల కుమార్,కాంగ్రెస్ నాయకులు శ్రీపాది హరికృష్ణ,ఎలికట్టే రాజు,కట్ర్యాల కారోబార్ తాటికాయల రమేష్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలోని జంతర్మంతర్ దగ్గర బీసీల పోరుగర్జన సభ

సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి): విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని బీసీల పోరుగర్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు తెలిపారు. ఈ పోరుగర్జన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిహా తో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులతో పాటు దేశంలోని తమిళనాడు, కర్ణాటక, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, తో పాటు వివిధ రాష్ట్రాల పార్టీల అధ్యక్షులు,నాయకులు పాల్గొని బీసీ బిల్లులను అమలుపరచాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు సంపూర్ణ మద్దతు ఎప్పుడు ఉంటుందని రిజర్వేషన్ల బిల్లుల కోసం కేంద్రంపై పార్లమెంటులో ప్రశ్నిస్తామని నిలదీస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన సర్వే నిర్వహించి ఆ సర్వేలో బీసీలు 56.33% ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికల్లో జరిగినటువంటి హామీలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి హామీ ప్రకారం విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని, ఈ బిల్లులు తెలంగాణ రాష్ట్రంలో అమలు రావాలంటే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని దానికోసం చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

# మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడించిన కేయూ విద్యార్థి సంఘాలు

**విద్యార్థి సంఘాల నాయకులకు,పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట**

**విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించి,నిర్బంధించిన పోలీసులు**

**రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు.భూములను వేలం వేసే ఆలోచనను విరమించుకోవాలి**








నమస్తే హైదరాబాద్ : హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై పోలీసులు జరిపిన లాఠీచార్జీని నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు బుధవారం హనుమకొండలోని రాంనగర్ లో గల మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడించారు.పోలీసు వలయాన్ని ఛేదించుకొని విద్యార్థులు కొండా సురేఖ ఇంటి గేటు ముందు కూర్చొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.పోలీసులకు విద్యార్థి సంఘ నాయకులకు తీవ్ర వాగ్వాదం తోపులాట జరిగింది.విద్యార్థులను పోలీసులు బలవంతంగా వ్యాన్లలో ఎక్కించి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. విద్యార్థుల పట్ల కర్కశంగా,అత్యంత పాశవీకంగా వ్యవహరిస్తూ,అక్రమ లాఠీచార్జీలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులపై లాఠీఛార్జికి పాల్పడిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.హెచ్.సి.యు.భూములను కార్పొరేట్,పెట్టుబడిదారులకు అప్పగించే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం హెచ్సీయూలో చెట్లను నరికి వేస్తూ పర్యావరణాన్ని దెబ్బతీసే చర్యలను విరమించుకోవాలని అన్నారు.ప్రభుత్వ భూములను,విశ్వవిద్యాలయాల భూములను పరిరక్షించాల్సిన ప్రభుత్వమే వాటిని తెగ నమ్మాలని చూడటం కంచే చేను మేసిన చందంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, భవిష్యత్ విద్యార్థుల ప్రయోజనాలకు, యూనివర్సిటీలో పరిశోధనల అభివృద్ధికి, నాణ్యమైన ప్రయోగశాలల నిర్మాణానికి ఉపయోగపడే భూములను వేలం వేసే పద్ధతులను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి (పి.డి.ఎస్.యు), భాషబోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్), బి.నరసింహరావు (పి.డి.ఎస్.యు),కే.శ్రావణ్ (డి.ఎస్.ఏ), మాలోత్ రాజేష్(యుఎన్ఎఫ్ఐ),మర్రి మహేష్ (పి.డి.ఎస్.యు), మంద నరేష్ (ఏ.బి.ఎస్.ఫ్),ఎల్తూరి సాయికుమార్ (ఎస్.ఎస్. యు),కుమ్మరి శ్రీనాథ్ (ఎమ్.ఎస్.ఎఫ్), శివ నాస్తిక్ బిఎస్ఎఫ్,పాల్గొన్నారు.విద్యార్థి సంఘల నాయకులు బి నరసింహారావు,మొగిలి వెంకట్ రెడ్డి, భాష బోయిన సంతోష్,మాలోత్ రాజేష్,కే.శ్రావణ్, మర్రి మహేష్,కె. శ్రీనాథ్,ఇ.సాయి,వంశీ,శివ, సి.హెచ్.వినయ్ లను సుబేదారి పోలీస్ స్టేషన్లో అరెస్టు చేసి నిర్బంధించారు.

# వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం

ఘట్కేసర్ ఏప్రిల్ 2 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ రైల్వే పరిసర ప్రాంతాల్లో వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం. పరశురాం మాట్లాడుతూ హెల్మెట్ కంపల్సరిగా ధరించాలని, మైనర్లకు బండి ఇవ్వకూడదని ఇచ్చినచో కఠిన చర్యలు తీసుకుంటామని, అన్నివేళలా బండి యొక్క పేపర్లు మొబైల్ లో గాని, పేపర్ రూపంలో గానీ తమ వద్ద ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, నరసింహ, శ్రీకాంత్, శేఖర్, ఏ ఎస్ ఐ మహేందర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు..

ఏపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన జనసేన నేత కొణిదల నాగబాబు, బీజేపీ నేత సోము వీర్రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఇద్దరు నేతలతో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసనమండలి సభ్యునిగా బుధవారం మండలి ఛైర్మన్ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేశారు. గత మార్చి నెలలో జరిగిన శాసనసభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సూచనలకు అనుగుణంగా నాగబాబు శాసనమండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. శాసనమండలి ఛైర్మన్ కార్యాలయంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాగబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకరంగా కలిశారు.

# ఎన్ కౌంటర్ లన్ని ప్రభుత్వ హత్యలే

## ఎన్కౌంటర్లో మృతి చెందిన కామ్రేడ్ రేణుక మృతదేహానికి నివాళులర్పించిన వివిధ ప్రజా సంఘాలు

జనగామ జిల్లా, దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని దంతేవాడ బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో సోమవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మహిళ మావోయిస్టు చనిపోయింది . ఆమె దండకారణ్య స్పెషల్ జోన్ ల్ కమిటీ మెంబర్ ప్రెస్ టీం ఇంచార్జ్ రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. విషయం తెలుసుకున్న రేణుక సోదరుడు జీవికే ప్రసాద్ అలియాస్ సుఖదేవ్ అలియాస్ గూడ్స ఉసెండి సైతం మావోయిస్టుగా పని చేసి 2014లో లొంగిపోయాడు. ప్రస్తుతం ఢిల్లీలో జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. మరో సోదరుడు రాజశేఖర్ అడ్వకేట్ గా పనిచేస్తున్నాడు. రేణుక మృదేహాన్ని తీసుకొచ్చేందుకు దంతవాడకు బయలుదేరినట్లు సోదరుడు జీవీకే ప్రసాద్ తెలిపారు. మంగళవారం రాత్రి ఒకటి గంటలకు తీసుకొచ్చారు. బుధవారం దేవరుప్పుల మండల కడవెండి గ్రామంలో మృతదేహంపై ఎర్ర జెండా కప్పి వివిధ సంఘాలు భారీ ఎత్తున కామ్రేడ్ లాల్ సలాం అంటూ నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగాం ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డికడవెండి గ్రామానికి వచ్చి ఆమె మృతదేహానిపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేణుక ను కాంగ్రెస్ పార్టీ హత్య చేసిందని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎక్కడ ఒక ఎన్కౌంటర్ కూడా జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వరుసగా ఎన్కౌంటర్ జరుగుతున్నాయని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలుపుకొని ఎన్కౌంటర్ జరుపుతున్నారని ఎన్కౌంటర్లను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. వివిధ ప్రజా సంఘాలు గ్రామ నాయకులు భారీ ఎత్తున చేరుకొని కడసారి చూసేందుకు బయలుదేరి. ఆమె అంతిమయాత్రలో పాల్గొని కామ్రేడ్ లాల్ సలాం అంటూ ఎర్రజెండా పట్టుకొని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో, వివిధ ప్రజా సంఘాలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, పాల్గొన్నారు.







# అబ్బ.. కూల్ న్యూస్..

ఎండలు దంచి కొడుతున్నాయి.. భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొననున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. మంగళ, బుధవారాల్లో ఉష్ణోగ్రతలు 40ీ%జ% లోపే పరిమితమైనట్లు పేర్కొన్నారు. రానున్న మూడు రోజులు కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. విచిత్రమైన వాతావరణ అంచనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం (03-04-25) అల్లూరిసీతారామరాజు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు, శుక్రవారం రాయలసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురంమన్యం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదన్నారు.

## ఉచిత సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి









**నమస్తే హైదరాబాద్ :** ఉచిత సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం అని,ఈ పథకాన్ని మార్చే శక్తి భవిష్యత్తులో ఎవరికీ ఉండదని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం సంగెం మండలంలోని గవిచర్ల,మొండ్రాయి గ్రామాలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేదలకు ఆహార భద్రత కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని,సన్న వడ్లకు 500రూ బోనస్ ఇచ్చామని తెలిపారు.సన్న బియ్యం పంపిణీతో పేదలకు మరింత లాభం చేకూరుతుందన్నారు. రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు.ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు.ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రారంభించి అమలు చేసామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని అమలు చేసామని,నేడు 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచామన్నారు.సంగెం మండలం పల్లారుగూడ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తాం

### గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న వర్ధంతి



**నమస్తే హైదరాబాద్ :** బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఉద్యమస్ఫూర్తిని కొనసాగిస్తామని జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సొసైటీ అధ్యక్షుడు సమ్మెట సూరి గౌడ్, ఉపాధ్యక్షుడు సట్ల సూరి గౌడ్ లు కొనియాడారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్థంతి సందర్భంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కంఠమహేశ్వర ఆలయం ఎదుట గౌడ సంఘం ఆధ్వర్యంలో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,సొసైటీ అధ్యక్షుడు సమ్మెట సూరి గౌడ్, ఉపాధ్యక్షుడు సట్ల సూరి గౌడ్ లు సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ గౌడ జాతి ముద్దు బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని,గోల్కొండ కోటపై బడుగుల జెండా ఎగురవేసిన బహుజనుల ముద్దుబిడ్డ అని కొనియాడారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు సట్ల నర్సింహులు,సాయిలు, కత్తి వేణు,సట్ల సమ్మయ్య,పెద్దగోని కవిరాజు, తాల్లపెల్లి గోపి,శ్రీనివాస్,సట్ల లక్ష్మినారాయణ, పెద్దగోని కోటి,సమ్మెట రాజు,బూడిది రమేష్,గడ్డం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసమే సన్నబియ్యం పంపిణీ

### వర్ధన్నపేటలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** :పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని 25,28,29,32 రేషన్ షాపులలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఆహారభద్ర చట్టాన్ని తీసుకువచ్చి పేదల ఆకలి తీర్చే ప్రయత్నం చేశామన్నారు.సన్న బియ్యం పథకమును తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,మంత్రివర్గానికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరూపరుస్తూ గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ,పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నాయని,ఎన్నికలు వచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామని, ఇప్పటికే సన్న వడ్లకు 500 రూ బోనస్,రైతు రుణమాఫీ,మహాలక్ష్మి పథకం,ఉచిత బస్సు ప్రయాణం,మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో భారీ అప్పులు చేసిందని,పేదల కడుపు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ సాగర్,మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్,టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్,తుమ్మల రవీందర్,మంచాల రామకృష్ణ,మహిళా నాయకులు కర్ర మాలతి రెడ్డి, తొర్రి పద్మ,ఇల్లందుల ఎలీషా,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**నమస్తే హైదరాబాద్ :** వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రూపొందించిన శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగాన్ని వరంగల్ బీజేపీ సీనియర్ నాయకులు,జాతీయ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆవిష్కరించారు.బుధవారం వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని ఓ సిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు నివాసంలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ పాత్రికేయులకు,తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.డబ్ల్యూజేఐ కృషిని అభినందించారు.డబ్ల్యూజేఐ చేపట్టే అన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.పాత్రికేయులకు,పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఎన్.ఎస్. రావు,వరంగల్ జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్,యంసాని శ్రీనివాస్,యామ్స్ పెన్ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్,భూక్యా సిద్ధు నాయక్,ప్రదీప్ నాయక్,బీజేపీ నాయకులు రాజేశ్వర్ రావు,పీఆర్ఓ వినయ్ పటేల్,పీఏ సంపత్,రాజందర్,బీ సతీష్ గౌడ్,ఏ రాధాకృష్ణ,చింతపట్ల సాయి కుమార్,గోపాల్ రావు,శోభారాణి,రమేష్ కాందాల,రడపాక ప్రదీప్, షణ్ముఖ చారీ,తదితరులు పాల్గొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతి

### నివాళులు అర్పించిన గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బత్తిని నరసింహ గౌడ్




**నమస్తే హైదరాబాద్ :** :బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ వర్ధంతి కార్యక్రమాన్ని మల్కాజిగిరి నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బత్తిని నరసింహ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ బత్తిని నరసింహ గౌడ్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ పార్లమెంట్ సభ్యులు,ప్రస్తుత ఏపీ స్టేట్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ గౌడ్,బీజేపీ నాయకులు వి కే మహేష్,ఉడుత నవీన్,వాసంసెట్టి శ్రీనివాస్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గౌడ సంఘం అధ్యక్షుడు డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్,బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న,జనసేన రాష్ట్ర నాయకులు జినుకుంట్ల రమేష్ గౌడ్,తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొమ్మెన రాజు గౌడ్ హాజరయ్యారు.బహుజనుల కొరకు సర్వాయి పాపన్న చేసిన పోరాటం గురించి, గోల్కొండ ఖిలాను ఏలిన ఒక గీతా కార్మికుడిగా వివిధ కోటలను అక్రమించి బహుజనులకు రాజ్యాధికారం ఇచ్చిన గొప్ప నాయకుడుగా,ఇన్ని సంవత్సరాలు అయినా ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకునే భాగ్యం మనందరికీ దక్కినందుకు గర్వంగా ఉందని కొనియాడారు.ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాల్నే వెంకట నరసయ్య,అంబాల శ్రీనివాస్ గౌడ్,కోళ్ల ఈశ్వర్ ప్రసాద్,టిఎన్ కృష్ణా గౌడ్,సిద్దులు గౌడ్,వాసగొని శ్రీనివాస్ గౌడ్, పిట్టల భాస్కర్,రామ్మోహన్ కురుమ,రవీందర్ గౌడ్,పిట్టల శ్రీనివాస్,అజయ్ గౌడ్,సుదర్శన్ గౌడ్,నరహరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్,గోల్డ్ మెన్ సతీష్ గౌడ్,జై గౌడ సేన జాతీయ గౌరవాధ్యక్షులు కామేశ్వర్ గౌడ్,నగేష్ యాదవ్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్న బీజేపీ

- రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవే రటమే యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశ్యం
- జోరుగా సాగిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర
- పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని అణచివేసే కుట్రలు చేస్తున్న బీజేపీ
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





నమస్తే హైదరాబాద్ : :రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదంతో ఉద్యమిద్దామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు.రాజ్యంగ పరిరక్షణలో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశ్యంతో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు లోకసభ సభ్యులు రాహూల్ గాంధీ,పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన పాదయాత్రలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,ఇంచార్జ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,సీనియర్ నాయకులు వరదరాజేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్,స్టేట్ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్ పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి పరిరక్షణ యాత్ర ను ప్రారంభించి సుమారు 2 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి ప్రజలకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ముఖ్య ఉదేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకుసాగారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబేడ్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు.


పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అణగదొక్కాలని చూస్తుందన్నారు.కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేడ్కర్ ను అవమానించారన్నారు.గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. గాంధీ,అంబేద్కర్ ఆశయాలను,సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటిగా అమలుపరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు.కానీ బిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది,ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉంది ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు.అందుకే రాజ్య%శీ%గాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్,జై సంవిదాన్ అభియాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కిసాన్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు వైస సురేష్ కుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కర్ర మాలతీ రెడ్డి,నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,నాంపల్లి రవీందర్,మహ్మద్ అక్బర్,నాంపల్లి యాదగిరి,తీగల సునీత,పాక సుజాత,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

### సభను విజయవంతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నమస్తే హైదరాబాద్ : :ఈ నెల 27 న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి రావాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, అభిమానులకు,ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని పరకాల మున్సిపాలిటీ, పరకాల,నడికూడా,ఆత్మకూరు,దామెర,గీసుగొండ,సంగెం మండలాల,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15,16,17 డివిజన్లలోని సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది,అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.నేడు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగలేని పరిస్థితుల్లో ఉన్నారని,15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు భయపడే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవడంలేదని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ మరికొంత కాలం ఓపిగ్గా, సమన్వయంతో ఉండాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలపాలని,అదేవిదంగా పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతికార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదని, ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.ఈ నెల 27న ఎల్కతుర్తి శివారులో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో నియోజకవర్గం నుండి తరలి వెళ్దామని గురువారం నుండి ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాలలోకి వెళ్లి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.ఏ గ్రామం నుండి ఎంతమంది పార్టీ శ్రేణులు సభకు వస్తున్నారో,కావాల్సిన వాహనాలు ఎన్నో జాబితా సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో పరకాల మున్సిపాలిటీ,పరకాల, నడికుడా,ఆత్మకూరు,దామెర,గీసుగొండ,సంగెం, మండలాల,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15,16,17 డివిజన్ల సమన్వయ కమిటీ సభ్యులు,మండల అధ్యక్షులు,కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.





## హెచ్.సి.యు భూముల వేలంను ప్రభుత్వం విరమించుకోవాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య

నమస్తే హైదరాబాద్ : :హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూముల అమ్మకం కోసం వేలం వేయడాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద,జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విచారకరమన్నారు.భూముల అమ్మకాలను నిలిపివేయాలని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని,లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలను కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



## సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన తహసీల్దార్ విజయ్ సాగర్

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ ప్రారంభించారు. బుధవారం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని 11,12 చౌక ధరల దుకాణంలలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి తహసీల్దార్ విజయ్ సాగర్ ముఖ్య అతిధిగా హాజరై బియ్యం పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికి ప్రభుత్వం ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు.ప్రతి నిరుపేదలకు పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశ్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు చీరబోయిన



రాజు,నాయకులు మెరుగు రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తీగల రాకేష్ యాదవ్,గ్రామ అధికారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ తెల్ల రేషన్ కార్డుదారులకు వరం

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం తెల్ల రేషన్ కార్డుదారులకు ఒక వరమని వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు బుధవారం ల్యాబర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందజేయడం జరుగుతుందన్నారు.దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం అని మహిళలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ల్యాబర్తి గ్రామపంచాయతీలోని రేషన్ షాప్ లో లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.

# గచ్చిబౌలి భూములపై బీజేపీ,బీఆర్ఎస్ రాద్ధాంతం తగదు

## టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలో400 ఎకరాల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుల్లో కొట్లాడి సాధించిందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ విషయంలో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల నాయకులు అవి హెచ్.సి.యూ. భూములు అని రాద్ధాంతం చేయడం వారి అవగాహనారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు.బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వాస్తవానికి ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు 2003లో ఐఎంజీ అకాడమీస్ సంస్థకు కేటాయించారు.ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఐఎంజీ అకాడమీస్ సంస్థకు భూమిని కేటాయించిన ఉత్తర్వులను రద్దు చేసి,2006 నవంబరులో ఏపీ యూత్ అడ్వాన్స్ మెంట్ టూరిజం,కల్చరల్ డిపార్టుమెంటుకు కేటాయించడం జరిగింది.అయితే, తమకు కేటాయించిన భూమి బదలాయింపు రద్దుపై ఐఎంజీ అకాడమీస్ సంస్థ 2006లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది.అందులో ప్రతివాదులుగా న్యాయ,శాసన వ్యవహారాలశాఖ,యూత్,టూరిజం, కల్చరల్ డిపార్టుమెంట్,క్రీడాశాఖ వీసీ, ఎండీతోపాటు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్,శేరిలింగంపల్లి తహసీల్దార్,పైన అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలను చేర్చడం జరిగింది.ఈరోజు బీజేపీ,బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లుగా ఆ భూములు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీవి అయితే హెచ్.సి.యూ అధికారులను కూడా కేసులో ప్రతివాదులుగా చేర్చేవారు కదా? దీన్నిబట్టి ఈ భూములు సెంట్రల్ యూనివర్సిటీవి కావని స్పష్టమవుతుందని వివరించారు.వాస్తవాలు ఇలా ఉంటే రాజకీయ కుట్రలు చేస్తూ,ప్రసార మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారాలు చూస్తూ,విద్యార్థులను రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు.ఐఎంజీ అకాడమీస్ సంస్థకు వ్యతిరేకంగా 2004లో హైకోర్టులో తీర్పు రావడంతో రావడంతో,ఆ సంస్థ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ 9265/2024 ద్వారా సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేయడం జరిగిందన్నారు.సుప్రీంకోర్టు కూడా ఈ భూములు ప్రభుత్వానివేనని తీర్పునివ్వడంతో సుదీర్ఘ పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వ వాదనను బలంగా వినిపించి అన్యాయం కానున్న భూములను రేవంత్ సర్కారు కాపాడిందన్నారు.ఇది చూసి ఓర్వలేని కుహనా బీజేపీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలతో అమాయక విద్యార్థులను రెచ్చగొడుతున్నారని,ఇది మంచి పద్ధతి కాదని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. ఎవరు అవునన్నా,కాదన్నా..కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూముల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐటీ అభివృద్ధి చేసి తీరుతుందన్నారు.వాస్తవాలను వక్రీకరించి,తప్పుడు ప్రచారాలతో విద్యార్థులను రెచ్చగొట్టే బీజేపీ,బీఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన,న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# పేదల ఆకలిని గుర్తించిన మనసున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం

## సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలి

## దళారులకు అమ్ముకోవద్దు

## మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నమస్తే హైదరాబాద్ : :దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసారని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి,జాఫర్ గూడెం,రఘునాథపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు.ఈ సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఈ రోజు సన్న బియ్యం పంపిణీ చెస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా అదే స్థాయిలో గుర్తుండిపోతుందని అన్నారు.ఇప్పటి వరకు ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ మార్గాల్లో రాష్ట్రం దాటి,దేశం దాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదల కడుపు నింపాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఒక్కరికీ 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేసిందని అన్నారు.సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవినీతి,అక్రమాలకు తావు లేకుండా అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రతీరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాని వెల్లడించారు.కరువు మండలాలుగా ఉన్న రఘునాథపల్లి,లింగాల ఘనపూర్ మండలాలకు గోదావరి జలాలు తీసుకువచ్చానని తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాలువల వెంట తిరుగుతూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం,పూడికతీత,చెట్ల తొలగింపు వంటి పనులను వేగవంతం చేసి ఈ రోజు జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగలిగామని అన్నారు.మరో ఏడాది కాలంలో నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్దే నా ఏకైక ఎజెండా అని,నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్న

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నమస్తే హైదరాబాద్ : :బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం అవిశ్రాంత పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న నేటి తరానికి ఆదర్శప్రాయుడని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కొనియాడారు.బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315వ వర్ధంతి సందర్భంగా వరంగల్ ఎంపీ కడియం కావ్య ఢిల్లీలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్టమొదటి వీరుడు సర్వాయి పాపన్న అని కీర్తించారు.సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా,గీత కార్మికుడిగా కొనసాగిన తన ప్రస్థానంలో అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధుడు పాపన్న అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,పోరిక బలరాం నాయక్,రఘురాం రెడ్డి, గడ్డం వంశీకృష్ణ,సురేష్ కుమార్ షెట్కర్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ క్లాసుల పేరిట విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న నారాయణ కళాశాల

## బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట బబ్లూ గౌడ్



నమస్తే హైదరాబాద్ : :తెల్లవారుజామున 6 గంటలకు స్పెషల్ క్లాస్ పేరుతో నారాయణ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు నరకం చూపిస్తున్నారని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట బబ్లూ గౌడ్ అన్నారు.బుధవారం ఈ విషయం తెలుసుకున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్ట బబ్లూ గౌడ్ వెంటనే ఎస్ ఆర్ నగర్ లో ఉన్న నారాయణ కళాశాలకు చేరుకొని క్లాసులని బైకాట్ చేపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ క్లాస్ పేరిట క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో కార్పొరేట్ కాలేజీలను తరిమికొడతం అని అన్నారు.తల్లితండ్రులు లక్షలు లక్షలు ఫీజులు కట్టేది నాణ్యమైన విద్య కోసమని,స్పెషల్ క్లాస్ ల కోసం కాదు అని చెప్పారు.కార్పొరేట్ విద్యా సంస్థ యజమానులారా మీరు ఇదే మొండి వైఖరి పాటిస్తే మాత్రం రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మీ విద్యా సంస్థలకు తాళాలు వేస్తాం అని హెచ్చరించారు.విద్యార్థుల పక్షాన బీసీ విద్యార్థి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సీఎం రివ్యూలో శ్రీవారి ఏకాంత సేవపై ప్రధానంగా చర్చ

తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సీఎం రివ్యూలో శ్రీవారి ఏకాంత సేవపై ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తోంది. ఏకాంత సేవ సమయం రోజురోజుకి తగ్గిపోతుందని.. దీన్ని పెంచాల్సిన అవసరం ఉందని సీఎం దృష్టికి తీసుకెళ్లింది టీటీడీ.క్షణం తీరిక లేకుండా ప్రతిరోజు భక్తులకు దర్శనమిచ్చే శ్రీవారికి అర్ధరాత్రి ఒంటి గంటకు పవళింపు సేవ చేస్తారు. దీనినే ఏకాంత సేవ అని కూడా అంటారు. ముఖమంటపంలో రెండు వెండి గొలుసులతో కట్టిన ఊయలలో భోగ శ్రీనివాసమూర్తిని శయనింపచేసి పాలు, పళ్లు, బాదం పప్పు నైవేద్యంగా పెడతారు. రాత్రిపూట స్వామివారిని పూజించేందుకు వచ్చే బ్రహ్మదేవుని కోసం తగినంత నీటిని వెండి గిన్నెల్లో ఉంచుతారు. ఏడుకొండలవాడిని నిద్రపుచ్చేందుకు అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తారు. ఇది తాళ్లపాకవారి లాలిగా ప్రసిద్ధి పొందింది. ఈ ఏకాంత సేవ ఏడాదిలో 11 నెలల పాటు భోగ శ్రీనివాసుడికి.. ధనుర్మాసంలో శ్రీకృష్ణుడికి చేస్తారు. ఏకాంత సేవతో ఆ రోజు చేసే పూజలన్నీ ముగుస్తాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..